TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణ నేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 40 | శనివారం 6 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

## లోక్‌సభకు మమతా బెనర్జీ ..

2 లో..

### బహరాంపుర్ నుంచి పోటీకి యోచన



తృణమూల్ కాంగ్రెస్ కు లోక్‌సభలోనూ అసమ్మతి పెరుగుతున్న సంకేతాలు వెలువడుతుండటంపై ఆ పార్టీ సుప్రీం మమతా బెనర్జీ పార్లమెంటు దిగువ సభకు పోటీ చేసే ఆలోచనలో ఉన్నారని తెలుస్తోంది. ఇటీవల జరిగిన పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేతిలో టీఎంసీ ఓటమి పాలై అధికారం కోల్పోయింది. 80 సీట్లు గెలుచుకుని ప్రతి పక్షానికే పరమితమైంది. ఈ నేపథ్యంలో లోక్ సభకు పోటీ చేసే ఆలోచనలో మమతాబెనర్జీ ఉన్నట్టు పార్టీ వర్గాల సమాచారం.

## ఎస్‌యూ-57 యుద్ధ విమాన తయారుకు తాము సిద్ధమే



- ఈ విషయంలో ఎలాంటి పరిమితులు, సమస్యలు లేవు
- గగతనల రక్షణ వ్యవస్థలకూ ఇది వర్తిస్తుంది
- సహకరించే విషయంలో తాము ఎలాంటి పరిమితులు పెట్టుకోం
- భారత్‌కు రష్యా అధ్యక్షుడు పుతిన్ కీలక ఆఫర్

2 లో..

ఐదో తరం ఫైటర్ జెట్స్‌ను సమకూర్చుకునేందుకు భారత్ ప్రయత్నిస్తున్న నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్‌యూ-57 యుద్ధ విమానాన్ని భారత్‌తో కలిసి సయుక్తంగా తయారు చేసేందుకు తాము సిద్ధమేనని అన్నారు. ఈ ఫైటర్ జెట్‌కు సంబంధించి కీలక సాంకేతికతలను కూడా భారత్‌కు బదిలీ చేస్తామని పేర్కొన్నారు. గురువారం అంత ర్జాతీయ మీడియాతో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. చైనా తయారు చేసిన ఐదో తరం యుద్ధ విమానం జే-35 ఏఈని పాక్ కొనుగోలు చేయనుందన్న వార్తలు ఇప్పటికే రక్షణ వర్గాల్లో ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ఈ నేపథ్యం పుతిన్ ఆఫర్‌కు అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది. ప్రస్తుతం భారత్ వద్ద 5వ తరం యుద్ధ విమానాలు లేవు. అయితే, మధ్యశ్రేణి 5వ తరం యుద్ధ విమానం అభివృద్ధికి భారత్ ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించింది.

### క్రాకోచ్ జనతా పార్టీ తలపెట్టిన

## నిరసనపై పిల్.. తక్షణ విచారణకు ఢిల్లీ హైకోర్టు నో

2



దేశరాజధాని న్యూఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ తలపెట్టిన నిరసన కార్యక్రమం అదుపు తప్పకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలంటూ ఢిల్లీ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. అయితే, ఈ పిటిషన్‌పై తక్షణ విచారణకు హైకోర్టు నిరాకరించింది. జూన్ 6న కాక్రోచ్ జనతా పార్టీ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సేవ్ ఇండియా ఫౌండేషన్ అనే సంస్థ ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలు చేసింది.



## గ్రేట్ నికోబార్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ ఆన్‌లైన్ క్యాంపెయిన్

2

అండమాన్, నికోబార్ దీవులలోని గ్రేట్ నికోబార్ దీవిని ఒక వ్యూహాత్మక, ఆర్థిక, పర్యాటక కేంద్రంగా మార్చడం కోసం భారత ప్రభుత్వం 'గ్రేట్ నికోబార్ ప్రాజెక్ట్' చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ ద్వారా అంతర్జాతీయ కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ టెర్మినల్, గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం, విద్యుత్ ఉత్పాదన కేంద్రం, టౌన్‌షిప్ నిర్మాణం జరగనుంది.



2

## కొత్త పార్టీ ప్రకటించిన అన్నామలై.. వచ్చే ఎన్నికల్లో పోటీకి సై..

మాజీ ఐపీఎస్ అధికారి అన్నామలై కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేస్తుందన్నారు. కొత్త రాజకీయ ఉద్యమం చేయబోతున్నట్లు అన్నామలై తెలిపారు. భారతీయుడిగా, తమిళుడిగా గర్విస్తున్నానని, తన ఆలోచనలకు అనుగుణంగా ముందుకెళ్తానని స్పష్టం చేశారు. తమిళనాడు అభివృద్ధే తన ప్రథమ ప్రాధాన్యమన్నారు.

### తెలంగాణ అభివృద్ధికి

## 'డబుల్ ఇంజిన్ సర్కార్' అవసరం

2



తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు ఆశగా చూస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. శుక్రవారం బీజేపీ కార్యకర్తల శిక్షణ కార్యక్రమంలో రాంచందర్‌రావు పాల్గొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు.



2

## మైత్రీవనం అగ్నిప్రమాద స్థలాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్

## పాలన చేతకాకపోతే రాజీనామా చేయాలి: ఎంపీ ధర్మపురి అరవింద్



2

పాలన చేతకాకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్.. సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు.ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ, బీజేపీ నేతల ఇళ్ల ముందు ధాన్యం పోస్తామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని అన్నారు.

### భవిష్యత్తులో వర్షాలు వచ్చే పరిస్థితి

## లేదు.. నీటిని ఆదా చేయండి

2



## రిటైర్డ్ ప్రొఫెసర్ ఇంట్లో చోరీ కేసు.. పోలీసుల అదుపులో నేపాలీ గ్యాంగ్

హైదరాబాద్,

: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మల్కాజిగిరి చోరీ కేసులో నేపాలీ గ్యాంగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత నెలలో(మే నెల) మల్కాజిగిరి పరిధిలోని రిటైర్డ్ ప్రొఫెసర్ నివాసంలో నేపాలీ ముఠా భారీ చోరీకి తెగబడింది. ఇప్పటికే ఈ కేసులో ఇద్దరు కీలక సూత్రధారులను పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా మరో నలుగురిని పుణేలో అదుపులోకి తీసుకున్నారు. మొత్తం ఆరుగురు సభ్యులు పోలీసు కస్టడీలో ఉన్నారు. వీరిని ప్రస్తుతం పుణె నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు మల్కాజిగిరి పోలీసులు తెలిపారు.

# లోక్‌సభకు మమతా బెనర్జీ ..

### బహరాంపుర్ నుంచి పోటీకి యోచన

కోల్‌కతా: అన్వేషనేత్రం ప్రతినిధి

తృణమూల్ కాంగ్రెస్ కు లోక్‌సభలోనూ అసమ్మతి పెరుగుతున్న సంకేతాలు వెలువడుతుండటంపై ఆ పార్టీ సుప్రీం మమతా బెనర్జీ పార్లమెంటు దిగువ సభకు పోటీ చేసే ఆలోచనలో ఉన్నారని తెలుస్తోంది. ఇటీవల జరిగిన పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేతిలో టీఎంసీ ఓటమి పాలై అధికారం కోల్పోయింది. 80 సీట్లు గెలుచుకుని ప్రతిపక్షానికే పరమితమైంది. ఈ నేపథ్యంలో లోక్‌సభకు పోటీ చేసే ఆలోచనలో మమతాబెనర్జీ ఉన్నట్లు పార్టీ వర్గాల సమాచారం. బహరాంపుర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి మమతా బెనర్జీ పోటీ చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ నియోజకవర్గానికి ప్రస్తుతం టీఎంసీ ఎంపీ యూసఫ్ పఠాన్ ప్రాతినిధ్యం వహిస్తున్నారురు. ఆయనను రాజీనామా చేసి మమత పోటీకి మార్గం సుగమం చేయాలని కోరనున్నట్లు తెలుస్తోంది. 2011 ప్రపంచ కప్ విన్నింగ్ స్క్వాడ్‌లో ఒకరైన భారత మాజీ క్రికెటర్ పఠాన్ 2024 పార్లమెంటు ఎన్నికల్లో బహరాంపుర్ నుంచి గెలిచారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత అధీర్ రంజన్ చౌదరిపై 85,000 ఓట్ల ఆధిక్యంతో పఠాన్ గెలుపొందారు.

### ఆరుసార్లు ఎంపీ

మమతా బెనర్జీ గతంలోనూ లోక్‌సభ సభ్యురాలిగా ఉన్నారు. కోల్‌కతా సౌత్ నుంచి ఆరుసార్లు ఎంపీగా గెలిచారు. అయితే తొలి ఎన్నిక మాత్రం జాదవ్‌పుర్ నియోజకవర్గం నుంచి సీపీఐ అగ్రనేత సోమనాథ్ ఛటర్జీపై పోటీ చేసి గెలుపొందారు. 2011లో బెంగాల్ అసెంబ్లీకి వెళ్లేంతవరకూ లోక్‌సభ సభ్యురాలిగానే ఆమె ఉన్నారు. ఆ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ ఘనవిజయం సాధించింది. కాగా, ఇటీవల కాలంలో పార్టీ నాయకత్వం పనితీరుపై లోక్‌సభ టీఎంసీ సీనియర్ ఎంపీల్లో అసమ్మతి తలెత్తెది. కొందరు పార్టీ వీడే ఆలోచనలో ఉన్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. మమతకు సన్నిహితురాలిగా పేరున్న పార్టీ సీనియర్ ఎంపీ కాకోలి ఘోష్ దస్తిదార్ బహిరంగంగానే ఇటీవల తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. బరాసత్ నుంచి నాలుగు సార్లు ఎంపీగా ఉన్న ఆమె లోక్‌సభలో తనపై అనుచితంగా మాట్లాడుతున్నారంటూ టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీపై లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు ఫిర్యాదు చేశారు. పార్టీ పనితీరును ప్రశ్నించిన సీనియర్ ఎంపీల్లో సుఖేందు శేఖర్ రాయ్, శాంతను సేన్ సైతం ఉన్నారు.

### అసెంబ్లీలోనూ రెబల్స్ బెడద

ఇప్పటికే పశ్చిమబెంగాల్ అసెంబ్లీలో తిరుగుబాటును టీఎంసీ ఎదుర్కొంటోంది. టీఎంసీ బహిష్కృత నేత రితబ్రత బెనర్జీని అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా పార్టీకి చెందిన 57 మంది ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. స్పీకర్ రతీంద్ర బోస్ కూడా ఈ నియామకాన్ని గుర్తించారు. ఈ క్రమంలో ముందుగా లోక్‌సభలో అసమ్మతికి కళ్లెం వేసేందుకు దిగువ సభలో అడుగుపెట్టాలనే ఆలోచనలో మమతా బెనర్జీ ఉన్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# క్రాకోచ్ జనతా పార్టీ తలపెట్టిన నిరసనపై పిల్.. తక్షణ విచారణకు ఢిల్లీ హైకోర్టు నో

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

దేశరాజధాని న్యూఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ తలపెట్టిన నిరసన కార్యక్రమం అదుపు తప్పకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలంటూ ఢిల్లీ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. అయితే, ఈ పిటిషన్‌పై తక్షణ విచారణకు హైకోర్టు నిరాకరించింది. జూన్ 6న కాక్రోచ్ జనతా పార్టీ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సేవ్ ఇండియా ఫౌండేషన్ అనే సంస్థ ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలు చేసింది. కాక్రోచ్ జనతా పార్టీ నిరసన కార్యక్రమం నేపథ్యంలో పబ్లిక్ ఆర్డర్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఢిల్లీ పోలీసులు చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలంటూ సేవ్ ఇండియా ఫౌండేషన్ ఈ పిల్‌ను దాఖలు చేసింది. ఈ మేరకు పోలీసులకు మార్గదర్శకాలు జారీ చేయాలని ఢిల్లీ హైకోర్టును అభ్యర్థించింది. ప్రజల మౌలికవసతుల నిర్వహణకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని చెప్పింది. నిరసన చేపట్టేందుకు కాక్రోచ్ జనతా పార్టీ భారీ ఎత్తున ఆన్‌లైన్‌లో ప్రచారం చేస్తోందని సంస్థ తన పిటిషన్‌లో పేర్కొంది. భారీ ఎత్తున యువత పాల్గొనేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పింది. ఈ దిశగా ఆన్‌లైన్‌లో ప్రచారంలో ఉన్న కంటెంట్‌లో రెచ్చగొట్టే సందేశాలు ఉన్నాయని తెలిపింది. భద్రతా దళాలను అడ్డుకోవడం వంటి సందేశాలు కూడా ఉన్నాయని వెల్లడించింది. భారీ ఎత్తున జనాలు హాజరు కావాలని కాక్రోచ్ జనతా పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో పరిస్థితి అదుపు తప్పకుండా ముందస్తు చర్యలు అవసరమని పేర్కొంది. ట్రాఫిక్, ప్రజాభద్రతకు ఇబ్బంది లేకుండా ఢిల్లీలో ఏర్పాట్లు చేయాలని చెప్పింది. ఈ విషయాలపై ఇప్పటికే ఢిల్లీ పోలీసు కమిషనర్‌ను సంప్రదించినా ఇప్పటివరకూ ఎలాంటి మార్గదర్శకాలు జారీ కాలేదని తెలిపింది. చివరకు కోర్టును ఆశ్రయించినట్టు తెలిపింది. అయితే, న్యాయస్థానం మాత్రం ఈ పిటిషన్‌పై తక్షణ విచారణకు నిరాకరించింది.

# కొత్త పార్టీ ప్రకటించిన అన్నామలై.. వచ్చే ఎన్నికల్లో పోటీకి సై..

చెన్నై అన్వేషనేత్రం ప్రతినిధి



మాజీ ఐపీఎస్ అధికారి అన్నామలై కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేస్తుందన్నారు. కొత్త రాజకీయ ఉద్యమం చేయబోతున్నట్లు అన్నామలై తెలిపారు. భారతీయుడిగా, తమిళుడిగా గర్విస్తున్నానని, తన ఆలోచనలకు అనుగుణంగా ముందుకెళ్తానని స్పష్టం చేశారు. తమిళనాడు అభివృద్ధే తన ప్రథమ ప్రాధాన్యమన్నారు. అన్నామలై శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. మార్పు కోసమే బీజేపీలో చేరానన్నారు. రాజీనామా ఆమోదించిన బీజేపీ హైకమాండ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ అంటే తనకు ఎంతో గౌరవం ఉందని అన్నారు.

### రాజీనామా గురించి ముందే చెప్పా..

అన్నామలై తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'తమిళనాడులో బీజేపీ ఒంటిరిగా పోటీ చేయాలని ఆశించా. 18 నెలలుగా బీజేపీతో విభేదాలు ఉన్నాయి. బీజేపీకి నేను భారంగా ఉండాలనుకోవడం లేదు. అందుకే బీజేపీకి రాజీనామా చేశా. 2025 డిసెంబర్ నెలలోనే అధిష్ఠానానికి రాజీనామా గురించి చెప్పా. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యే వరకు పార్టీలో ఉన్నా' అని అన్నారు.

### కొత్త పార్టీ అవసరమే..

ఆయన మాట్లాడుతూ.. 'ఈ సమయంలో తమిళనాడుకు కొత్త పార్టీ అవసరమా అని అడిగితే.. కచ్చితంగా అవసరమే. ఓ షాపునకు వెళ్లి టూత్‌పేస్ట్.. బియ్యమో.. కందిపప్పో కొంటున్నపుడు పది షాపులు తిరుగుతాము. రేటు, నాణ్యత చెక్ చేసి కొంటాం. ఎందుకంటే అవి మన శరీరంలోకి పోయేవి. ఇప్పుడు ఎన్ని పార్టీలు ఉన్నా కూడా పార్టీ నాయకుడు ఎలాంటి వాడో ప్రజలు చూస్తారు. పక్కంటి వాళ్లను చూసినట్లే ప్రజలు మమ్మల్ని చూడబోతున్నారు. దూరం నుంచి ప్రజలకు అభివాదం చేసే రాజకీయాలకు మేము దూరం. కల్ట్ పాలిటిక్స్ నుంచి బయటకు రావాలి. రాజకీయాలను మారుస్తాం అంటున్నారు.. మళ్లీ అదే కల్ట్ పాలిటిక్స్ చేస్తున్నారు. కామన్ మ్యాన్ పాలిటిక్స్ ముందుకు తీసుకురావాలనుకుంటున్నా. కేవలం ముఖ్యమంత్రి కారణంగా మార్పు సాధ్యం కాదు. సర్పంచ్ దగ్గరి నుంచి ముఖ్యమంత్రి వరకు అందరూ నిబద్ధత కలిగిన వాళ్లు ఉంటేనే మార్పు సాధ్యం అవుతుంది' అని అన్నారు.

# ఎస్‌యూ-57 యుద్ధ విమాన తయారుకు తాము సిద్ధమే

### ఈ విషయంలో ఎలాంటి పరిమితులు, సమస్యలు లేవు

### గగతనల రక్షణ వ్యవస్థలకూ ఇది వర్తిస్తుంది

### సహకరించే విషయంలో తాము ఎలాంటి పరిమితులు పెట్టుకోం

### భారత్‌కు రష్యా అధ్యక్షుడు పుతిన్ కీలక ఆఫర్

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఐదో తరం ఫైటర్ జెట్స్‌ను సమకూర్చుకునేందుకు భారత్ ప్రయత్నిస్తున్న నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్‌యూ-57 యుద్ధ విమానాన్ని భారత్‌తో కలిసి సయుక్తంగా తయారు చేసేందుకు తాము సిద్ధమేనని అన్నారు. ఈ ఫైటర్ జెట్‌కు సంబంధించి కీలక సాంకేతికతలను కూడా భారత్‌కు బదిలీ చేస్తామని పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ మీడియాతో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. చైనా తయారు చేసిన ఐదో తరం యుద్ధ విమానం జే-35ఏఈని పాక్ కొనుగోలు చేయనుందన్న వార్తలు ఇప్పటికే రక్షణ వర్గాల్లో ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ఈ నేపథ్యం పుతిన్ ఆఫర్‌కు అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది. ప్రస్తుతం భారత్ వద్ద 5వ తరం యుద్ధ విమానాలు లేవు. అయితే, మధ్యశ్రేణి 5వ తరం యుద్ధ విమానం అభివృద్ధికి భారత్ ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించింది. 2035 నాటికి ఇది అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఈలోపు తక్షణ అవసరాల కోసం మరో ఫైటర్ జెట్ కోసం భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో అధ్యక్షుడు పుతిన్ ప్రతిపాదనకు ప్రాధాన్యం ఏర్పడింది. 'భారత్‌కు ఈ ఫైటర్ జెట్‌ను సరఫరా చేసేందుకు మేము సిద్ధంగానే ఉన్నాము. ఈ విషయంలో ఎలాంటి పరిమితులు, సమస్యలు లేవు. గగతనల రక్షణ వ్యవస్థలకూ ఇది వర్తిస్తుంది. వాస్తవానికి గతంలోనే ఈ విమానాన్ని సంయుక్తంగా అభివృద్ధి




చేద్దామని మేము ప్రతిపాదించాము. కానీ ఈ ప్రాజెక్టులో మేము తరువాత చేరుతామని భారత్ చెప్పింది. మేము ఇప్పుడు దీన్ని సొంతంగానే నిర్మించుకున్నాము. అయితే, భారత్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగానే ఉన్నాము' అని పుతిన్ చెప్పారు. రక్షణ రంగంలో భారత్‌కు సహకరించే విషయంలో తాము ఎలాంటి పరిమితులు పెట్టుకోమని స్పష్టం చేశారు. పాశ్చాత్య దేశాల నుంచి భారత్ అత్యాధునిక విమానాలు దిగుమతి చేసుకున్నప్పటికీ సాంకేతికత, కీలక సాఫ్ట్‌వేర్ బదిలీకి సంబంధించి చిక్కులు ఎదురవుతున్నాయి. ఇక ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్ ఎస్‌యూ-57 విమానాల కొనుగోలుకు సిద్ధమైందని అప్పట్లో వార్తలు వెలువడ్డాయి. శత్రుదేశ రాడాలర్లకు చిక్కకుండా ఉండేందుకు స్టెల్త్ టెక్నాలజీ, అత్యాధునిక ఏవియానిక్స్, అసాధారణ మెనూవరబిలిటీ ఉన్న ఎస్‌యూ-57ని బహుళార్థసాధక ఫైటర్ జెట్‌గా రష్యా అభివృద్ధి చేసింది. భూతల దాడులు, సముద్రదాడులతో పాటు గగనతలంలోని లక్ష్యాలను ఛేదించేలా ఈ ఫైటర్‌జెట్‌ను డిజైన్ చేసింది. అయితే, తమ అవసరాలకు ఇది తగినది కాదని భారత వర్గాలు అప్పట్లో భావించాయి. ముఖ్యంగా విమానం స్టెల్త్ సామర్థ్యాలపై భారత్ పూర్తి స్థాయిలో సంతృప్తి చెందలేదని మీడియాలో కథనాలు వెలువడ్డాయి. సాంకేతికత బదిలీకి సంబంధించి కూడా అభిప్రాయభేదాలు ఉన్నట్టు తెలిసింది. ప్రస్తుతం ప్రపంచంలో అమెరికాకు చెందిన ఎఫ్-35, చైనాకు చెందిన జే-35తో పాటు ఎస్‌యూ-57 విమానాలే 5వ తరం ఫైటర్ జెట్స్‌గా గుర్తింపు పొందాయి. ఇక తమ ఎఫ్-35 విమానాలను అమెరికా కూడా భారత్‌కు ఆఫర్ చేస్తోంది. దీంతో, భారత్ నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# గ్రేట్ నికోబార్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ ఆన్‌లైన్ క్యాంపెయిన్

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

అండమాన్, నికోబార్ దీవులలోని గ్రేట్ నికోబార్ దీవిని ఒక వ్యూహాత్మక, ఆర్థిక, పర్యాటక కేంద్రంగా మార్చడం కోసం భారత ప్రభుత్వం 'గ్రేట్ నికోబార్ ప్రాజెక్ట్' చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ ద్వారా అంతర్జాతీయ కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ టెర్మినల్, గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం, విద్యుత్ ఉత్పాదన కేంద్రం, టౌన్‌షిప్ నిర్మాణం జరగనుంది. 'గ్రేట్ నికోబార్ ప్రాజెక్ట్' కోసం కేంద్ర ప్రభుత్వం దాదాపు 80 వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోంది. ఈ ప్రాజెక్ట్‌ను ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రాజెక్ట్ కారణంగా అక్కడి పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటుందని ప్రతిపక్షాలు అంటున్నాయి. 'గ్రేట్ నికోబార్ ప్రాజెక్ట్'కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ ఆన్‌లైన్ క్యాంపెయిన్ చేపట్టారు. కేంద్రానికి వ్యతిరేకంగా ఛ+తీవవఅూజవతీ+తీవవ, చచీఅఔశీఖతీవీఖ్‌వతీం హ్యాష్‌ట్యాగ్స్‌తో.. దేశవ్యాప్త సంతకాల సేకరణ ఉద్యమానికి పిలుపునిచ్చారు. ప్రాజెక్ట్ కారణంగా నికోబార్ దీవుల్లో స్కూబా డైవింగ్‌తో పగడపు దిబ్బలను విధ్వంసం చేస్తున్నారంటూ రాహుల్‌గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు.

# తెలంగాణ అభివృద్ధికి 'డబుల్ ఇంజిన్ సర్కార్' అవసరం: రాంచందర్‌రావు

మహబూబాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు ఆశగా చూస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. శుక్రవారం బీజేపీ కార్యకర్తల శిక్షణ కార్యక్రమంలో రాంచందర్‌రావు పాల్గొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో నిధులు, నియామకాలు, సాగునీటి వ్యవస్థల్లో వైఫల్యాలు జరిగాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. అవినీతి, నిర్లక్ష్యంతో పాలన సాగిస్తోందని వ్యాఖ్యానించారు. రైతు రుణమాఫీ హామీ పూర్తిగా అమలు కాలేదని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి 'డబుల్ ఇంజిన్ సర్కార్' అవసరమని వెల్లడించారు. 2014 తర్వాత దేశంలో సంక్షేమం, అభివృద్ధి సమన్వయంతో ముందుకు సాగుతోందని రాంచందర్‌రావు అన్నారు. బీజేపీ కార్యకర్తలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియా వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. సాంకేతికతతో పాటు ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కొనసాగించాలన్నారు. శిక్షణా తరగతుల్లో చర్చించిన 12 అంశాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీజేపీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని నేతలకు రాంచందర్‌రావు సూచించారు.

# మైత్రీవనం అగ్నిప్రమాద స్థలాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్,

మైత్రీవనం అగ్నిప్రమాద ఘటనా స్థలాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈరోజు(శుక్రవారం) పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హర్ష మెస్‌ను కూడా రంగనాథ్ పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మైత్రీవనం సమీపంలో ఉన్న కేఎస్ఆర్ భవనానికి అనుమతులు ఉన్నాయా లేదా పరిశీలిస్తామన్నారు. నాలాను ఆక్రమించి భవనం కన్‌స్ట్రక్షన్ జరిగితే కచ్చితంగా కూలగొడతామని స్పష్టం చేశారు. కేఎస్ఆర్ భవనం షాప్స్ పక్కనే ఉన్న హర్ష డీలక్స్ మెస్‌ను కూడా పరిశీలించామన్నారు. అగ్నిప్రమాదంపై పోలీసుల విచారణ జరుగుతోందని తెలిపారు. హర్ష మెస్ డీలక్స్‌లో స్పార్క్ వల్ల ప్రమాదం జరిగిందా?.. షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందా అన్నది పోలీసుల దర్యాప్తులో తేలుతుందని రంగనాథ్ వెల్లడించారు. నాంపల్లి బిల్డింగ్ అగ్నిప్రమాదం అనంతరం ఎన్‌ఓసీలు జారీ చేశామన్నారు. ప్రమాదం ఎలా జరిగిందన్న అంశంపై దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు. అగ్నిప్రమాదం జరిగిన భవనానికి ఎంట్రీ అండ్ ఎగ్జిట్ పాయింట్లు ఒకే వైపు ఉన్నాయన్నారు. బిల్డింగ్‌కు ఫైర్ సేఫ్టీ నిబంధనలు లేవని తెలిపారు. హర్ష మెస్ వల్ల అగ్ని ప్రమాదం జరిగిందని బాధితులు చెప్తున్నారని.. ప్రమాదానికి గల కారణాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడవుతాయని రంగనాథ్ పేర్కొన్నారు.

# పాలన చేతకాకపోతే రాజీనామా చేయాలి: ఎంపీ ధర్మపురి అరవింద్

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

పాలన చేతకాకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్.. సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ, బీజేపీ నేతల ఇళ్ల ముందు ధాన్యం పోస్తామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని అన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి రైతుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి రాజకీయాలు చేయడం తగదని అరవింద్ వ్యాఖ్యానించారు.

### కేంద్రంపై నెపం సరికాదు

వరి కోతలు ప్రారంభమయ్యే ముందే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో విఫలమై కేంద్రంపై నెపం మోపడం సరికాదని విమర్శించారు. దొంగ ఇసుక, మొరం రవాణా కోసం ట్రాక్టర్లు, లారీలు అందుబాటులో ఉంటే, రైతుల ధాన్యాన్ని తరలించేందుకు మాత్రం కొరత వస్తుందా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐకి లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం బకాయిలు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ధాన్యాన్ని ఇళ్ల ముందు కుమ్మరిస్తామనడం రైతులను అవమానించడమేనని అన్నారు.

### రాజీనామా చేయాలి

రాష్ట్రంలో ఎంత పంట ఉత్పత్తి అవుతుందో ముందుగానే అంచనా వేసి ప్రణాళికలు రూపొందించకుండా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని అరవింద్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన చేతకాకపోతే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుపైనా విమర్శలు చేసిన ఆయన, ప్రస్తుతం ఉన్న నగర సమస్యలను పరిష్కరించకుండా కొత్త నగరాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నిరుద్యోగ భృతి, గ్రామీణ అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ ప్రయోజనాలకు అనుకూలంగా ముఖ్యమంత్రి ఇప్పటివరకు కేంద్రం ముందు బలమైన వాదన వినిపించలేదని అరవింద్ విమర్శించారు. కాంగ్రెస్ నాయకత్వం, రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై పలు ప్రశ్నలు లేవనెత్తుతూ, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# భవిష్యత్తులో వర్షాలు వచ్చే పరిస్థితి లేదు.. నీటిని ఆదా చేయండి: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కృష్ణకాంత్ పార్క్‌లో హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా 12 రోజుల పాటు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో నాకు సంబంధం లేదని ఎవ్వరూ అనుకోవద్దని తెలిపారు. అశోక చక్రవర్తి ఆనాడు మొక్కలు నాటారని.. ఈరోజు కూడా అది జ్ఞాపకం చేసుకుంటామని అన్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని కోరారు. ఢిల్లీ కాలుష్యపు కోరల్లో చిక్కుకుందని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌లో అలాంటి పరిస్థితి రావొద్దని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఈవీ వాహనాల వాడకం వల్ల పొల్యూషన్‌ను తగ్గించి పర్యావరణాన్ని కాపాడొచ్చన్నారు. భవిష్యత్తులో వర్షాలు రాకుండా ఉండే పరిస్థితి ఏర్పడుతుందని.. అందరూ నీటిని ఆదా చేయాలని సూచించారు. బోర్లు వేస్తే నీరు వచ్చే పరిస్థితులు లేవన్నారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి ఇంట్లో మొక్కలు నాటుకోవాలని కోరారు. ప్లాస్టిక్‌ను నియంత్రించాలని అన్నారు. భూమిలో కలిసి పోయే వ్యర్థాలను వాడితే మంచిదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక ఆలా, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూల లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ 'రోలెక్స్' తనిఖీలు

**జాతీయ రహదారి వెంట హోటల్స్, దాబాలు, విద్యాసంస్థల్లో తనిఖీలు.**



**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్: 05 (అన్వేషనేత్రం):**

జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది ఈరోజు సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు అని ఎస్పై తెలిపారు. గంజాయి లాంటి మాదకద్రవ్యాల నిర్మూలన, గుర్తింపు లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో పట్టణ కేంద్రంలో హోటల్స్, టీ దుకాణాలు, జాతీయ రహదారి వెంట హోటల్స్ దాబాలు, పాన్ డబ్బాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు, సోదాలు



నిర్వహించామని అన్నారు. ప్రస్తుత సమాజంలో గాంజాయి లాంటి మాదకద్రవ్యం మన యువతని సమాజాన్ని పట్టిపీడిస్తుందని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉండాలని అన్నారు. దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని. డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారు. ఎవరైనా గంజాయి ఉపయోగించేవారు ఉన్నా, సరఫరా చేసేవారు ఉన్నా అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# మొక్కలు నాటి.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం





**నల్లగొండ, జూన్ 5 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక నాగార్జున కళాశాల మైదానంలో నాగార్జున కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బండారు ప్రసాద్ తన తల్లి కీర్తిశేషులు శ్రీమతి బండారు వెంకటమ్మ జ్ఞాపకార్థం వాకర్స్ సభ్యులకు బట్ట సంచులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలంటే ప్లాస్టిక్ వినియోగంతో పాటు ఇంధన వాడకాన్ని తగ్గించాలని సూచించారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. భారత ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్కను నాటాలని బండారు ప్రసాద్ కోరారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, వాకర్స్ అసోసియేషన్ సభ్యులంతా ఈ కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పుల్లారావు, బి.ఎస్.ఆర్., వంగాల అనిల్‌రెడ్డి, పోతపాక లింగస్వామి, గుర్రం వెంకన్న, రావిరాల వెంకన్న, చింతపల్లి వెంకన్న, మిర్యాల యాదగిరి, విజయభాస్కర్‌రెడ్డి, పర్యావరణవేత్త మనీ రాజు, నిఖిల్, సరోజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మేరు రాజుకు ఘన సన్మానం చేసిన సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ

సిద్దిపేట కాంగ్రెస్ కుటుంబం తరఫున శుభాకాంక్షలు తెలిపిన ఇంచార్జి పూజల హరికృష్ణ సిద్దిపేట, జూన్ 5: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శ్రీ మేరుగు రాజు గారిని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ పూజల హరికృష్ణ గారు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ గారు మాట్లాడుతూ, పార్టీ బలోపేతం కోసం మేరు రాజు గారు అంకితభావంతో పనిచేస్తూ ఎస్సీ వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు. రాష్ట్ర నాయకత్వం ఆయనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీకి మరింత సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మల యాదగిరి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అతు హిమాముద్దీన్, ఎండి కలీముద్దీన్, మహిళా జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ, దాస అంజన్న, రాజా బహదూర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండి షాబుద్దీన్, మార్గ సతీష్, బిక్షపతి, వహాబ్, రాశాడు, మైపాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సీత బాలు, రాజిరెడ్డి, జనార్దన్ రెడ్డి, రజిని, సనా తదితరులు పాల్గొని మేరు రాజు గారిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తోందని, ఎస్సీ వర్గాలకు మరింత ప్రాధాన్యత కల్పించే దిశగా పార్టీ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. మేరుగు రాజు గారి నియామకం పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ముందుకు రావాలి: సీఐ రాజశేఖర్ రెడ్డి





**నల్లగొండ, జూన్ 5 (అన్వేషనేత్రం ప్రతినిధి) :**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సేవా భారతి ఆధ్వర్యంలో గురువారం నల్గొండ జేబీఎస్ పాఠశాలలో మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నల్గొండ వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పచ్చదనం పెంపొందించే లక్ష్యంతో గుట్ట ప్రాంతంలో సీడ్ బాల్స్‌ను విసిరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. యువతతో పాటు ప్రజలందరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. స్థానిక కార్పొరేటర్ మామిడి కార్తీక్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. సేవా భారతి జిల్లా అధ్యక్షుడు శిరీష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు సేవా భారతి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, జిల్లా వ్యాప్తంగా మొక్కల పెంపకం కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి కార్యకర్తలు భీమనపల్లి శ్రీకాంత్, రాజు, సందీప్, గణేష్, సునీత, ఎలేందర్‌తో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు ??

ప్రకృతి మనకు అందించిన అమూల్యమైన వరం. స్వచ్ఛమైన గాలి, నీరు, జీవవైవిధ్యం మరియు పచ్చదనం మన జీవితాలకు ఆధారం. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత కూడా. ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని కోరుతున్నాను. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, హరితమైన తెలంగాణను అందించేందుకు మనమందరం కలిసికట్టుగా కృషి చేద్దాం. "ఒక్క మొక్క -- భవిష్యత్ తరాలకు గొప్ప బహుమతి" ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.
ఝాన్సీరాజేంధరరెడ్డి టీపీసీసీ




# చిరుమర్తి లింగయ్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన తెలంగాణ జేఏసీ నేతలు

నకిరేకల్: మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రభుత్వ విప్ ఉ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం దంపతులపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ జేఏసీ నేతలు తీవ్రంగా ఖండించారు. నకిరేకల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆనాటి తెలంగాణ జేఏసీ కన్వీనర్ పూజార్ల శంబయ్య మాట్లాడుతూ, వేముల వీరేశం చిన్ననాటి నుండే విద్యార్థి నాయకుడిగా తన ప్రయాణం ప్రారంభించి, పీడిత ప్రజల కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడారని తెలిపారు. నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో వేముల వీరేశం గారి మీద ఉద్యమ







సమయంలో ఎన్ని కేసులు నమోదయ్యాయో తెలుసుకోకుండా అజ్ఞానిగా లా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. వేముల వీరేశం ఉద్యమ చరిత్ర గురించి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. లింగయ్యకు తెలియకపోవడం విడ్డూరమని పేర్కొన్నారు. ఉట్కూరు గ్రామంలో వేముల వీరేశంకు మంచి పేరు ఉందని, నిన్ను సొంత ఊళ్ళో ఎవరు దేఖరనీ పార్టీ కోసం, ప్రజల కోసం ఆయన కష్టపడుతున్న విధానాన్ని చూసే ప్రభుత్వ విప్‌గా నియమించారని తెలిపారు. చిరుమర్తి లింగయ్య తన మాటల తీరు మార్చుకోకపోతే తగిన బుద్ధి ప్రజలు చెబుతారని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో శంభు లింగారెడ్డి, నాగులంచ వెంకటేశ్వరావు, గద్దపాటి దానయ్య, బొల్లికొండ లింగయ్య, ఏసుపాదం, శెట్టిపల్లి కాశీరాం గార్లు తదితర తెలంగాణ జేఏసీ నేతలు పాల్గొని చిరుమర్తి లింగయ్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.





జనగామ జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు మరోసారి చొరవ చూపారు. ఈ క్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ శ్రీ సందీప్ కిషోర్ ఝా గారిని స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే గారు పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పాలకుర్తి నియోజకవర్గంలోని మూడు మండలాలకు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. రైతుల శ్రమకు తగిన గౌరవం దక్కేలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.. అదేవిధంగా దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే గారు కోరారు. ఎంతోకాలంగా ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు త్వరగా ఇళ్లను అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారిని విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.. పాలకుర్తి మండల కేంద్రంలో ప్రతిపాదిత మినీ స్టేడియం నిర్మాణానికి సంబంధించిన స్థల సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఎమ్మెల్యే గారు కోరారు. యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు మినీ స్టేడియం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, గ్రామీణ ప్రాంత యువతకు మెరుగైన అవకాశాలు కల్పించడానికి ఇది దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.. అదేవిధంగా దేవరుప్పుల మండలంలో ప్రతిపాదిత గోదాం నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ పనులను పూర్తి చేసి ప్రభుత్వానికి త్వరలోనే నివేదిక పంపించాలని కలెక్టర్ గారిని కోరారు. రైతులు తమ ధాన్యాన్ని భద్రంగా నిల్వ చేసుకునేందుకు గోదాం నిర్మాణం ఎంతో అవసరమని ఎమ్మెల్యే గారు తెలిపారు.. పాలకుర్తి మండలం కొండాపురం పెద్దతండా (కె) గ్రామంలోని ప్రైమరీ స్కూల్‌ను ప్రీ-ప్రైమరీ స్కూల్‌గా అప్‌గ్రేడ్ చేయాలని కూడా ఎమ్మెల్యే గారు విజ్ఞప్తి చేశారు. గిరిజన ప్రాంతాల్లో చిన్నారులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్నారుల భవిష్యత్తు దృష్ట్యా విద్యా సౌకర్యాల విస్తరణ అత్యవసరమని పేర్కొన్నారు.. అలాగే పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామంలోని ప్రముఖ పోతన దేవాలయ అభివృద్ధి పనులపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి పనులు వేగవంతం అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే గారు కోరారు. ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా అధికారులు చొరవ చూపాలని సూచించారు.. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సాంకేతిక సమస్యలను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు త్వరగా ఇండ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గారు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు సమయానికి అందేలా అధికారులు పనిచేయాలని సూచించారు.. ఎమ్మెల్యే గారు ప్రస్తావించిన ప్రతి అంశాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ సందీప్ కిషోర్ ఝా గారు శ్రద్ధగా విన్నారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై జిల్లా యంత్రాంగం సానుకూలంగా స్పందించడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు..

# బ్యాంకు నూతన కార్యాలయాన్ని ప్రారంభించి ప్రత్యేక పూజలు

దేవరుప్పుల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన డీసీసీబీ బ్యాంకు బ్రాంచ్‌ను ముఖ్య అతిథిగా విచ్చేసి పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు బ్యాంకు నూతన కార్యాలయాన్ని ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బ్యాంకు సిబ్బంది, అధికారులు మరియు స్థానిక



ప్రజలతో కలిసి శాఖ కార్యకలాపాలను పరిశీలించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ కావడం ఎంతో సంతోషకరమని అన్నారు. రైతులు, మహిళా సంఘాలు, యువత, చిన్న వ్యాపారులు సులభంగా రుణాలు పొందడంతో పాటు వివిధ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఈ డీసీసీబీ బ్యాంకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు డిజిటల్ బ్యాంకింగ్ సేవలను వినియోగించుకుని ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని కోరారు.. ప్రభుత్వం మరియు రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ప్రతి మండల కేంద్రంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తోందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. దేవరుప్పుల మండల ప్రజలకు నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందించడంలో ఈ నూతన బ్రాంచ్ కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో డీసీసీబీ బ్యాంకు అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# మళ్లీ టారిఫ్‌లతో 'ట్రంపరి'తనం



సుంకాలు, ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలను హారెత్తిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మళ్లీ తాజాగా అదనపు టారిఫ్ కొరడా ఝుళిపించడానికి సిద్ధమయ్యారు. ప్రస్తుతం ఇది ప్రతిపాదనలో ఉంది. తమ వాణిజ్య చట్టాన్ని అడ్డుపెట్టుకుని త్వరలో దీన్ని అమలు చేయనున్నారు. ఇంతవరకు విధించిన టారిఫ్‌ల నుంచి వచ్చిన ఆదాయం చాలావరకు ఇరాన్‌పై యుద్ధం కోసం ఖర్చు చేయడానికే ఆవిరైపోతోంది. ఇప్పటికే 100 బిలియన్ డాలర్ల కన్నా ఎక్కువగానే యుద్ధం వల్ల అమెరికా నష్టపోయింది. ఇది ప్రతీకార సుంకాల నుంచి వచ్చే సంపాదనకు రెట్టింపుగా లెక్కగడుతున్నారు. టారిఫ్‌ల నుంచి ఎంత ఆదాయం వస్తున్నా సంచి లాభం చిల్లుతో సరి అన్న చందంగా అమెరికా ఖజానా పరిస్థితి తయారైంది. అనవసర, భారీ ఖర్చుతో కూడిన యుద్ధానికి వెంటనే ముగింపు పలకాలని అమెరికా ప్రతినిధుల సభ తాజాగా డిమాండ్ చేయడం గమనార్హం. ఇరాన్‌పై సైనిక చర్యలు నిలిపివేసే తీర్మానానికి 215 మంది అనుకూలంగా, 208 మంది వ్యతిరేకంగా ఓటు వేశారంటే అమెరికా ప్రజలు ట్రంప్ విధానాలపై ఎంత విసిగిపోతున్నారో తెలుస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ తదితర 60 దేశాలపై వాణిజ్యచట్టం సెక్షన్ 301 కింద కొత్తగా అదనంగా 12.5% వరకు సుంకాలు అదనంగా విధించాలని ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. దీని ద్వారా పాత సుంకాలను మరింత శాశ్వతమైన, చట్టపరమైన ఆధారాలతో భర్తీ చేయడానికి వీలవుతుందని భావిస్తోంది. తాత్కాలిక సుంకాల విధింపు పైనే గతంలో ఫిబ్రవరి 20న సుప్రీం కోర్టు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేయడమే కాదు అమెరికా అధ్యక్షుడికి కానీ, వైట్‌హౌస్‌కు కానీ టారిఫ్‌లు విధించే అధికారం లేదని తేల్చిచెప్పింది. అంతర్జాతీయ అత్యవసర అధికారాల చట్టం కింద ప్రపంచవ్యాప్తంగా విధించిన భారీ సుంకాలు రాజ్యాంగ విరుద్ధమని హెచ్చరించింది. వసూలు చేసిన టారిఫ్‌లను తిరిగి వడ్డీతోసహా దిగుమతిదారులకు చెల్లించాలని చారిత్రాత్మక మైన తీర్పు ప్రకటించింది. ఇంత జరిగినా ట్రంప్ ఏమాత్రం చలించడం లేదు. ఇదిలా ఉండగా 10% వరకు విధించిన గత తాత్కాలిక టారిఫ్‌ల చెల్లుబాటుకు నిర్దేశించిన 150 రోజుల గడువు జులై 24 నాటికి ముగియనుంది. ఈ నేపథ్యంలో అమెరికా వర్తక ప్రతినిధి బృందం భారత్ తదితర 60 దేశాలపై సెక్షన్ 301 కింద కొత్త అదనపు సుంకాలను 12.5% వరకు ప్రతిపాదించడం కేవలం ఆర్థికపరమైనదే కాదు, ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల మధ్య అమెరికా చేస్తున్న దౌత్యపరమైన ఒత్తిడి అని చెప్పాలి. వెట్టిచాకిరీ లేదా బలవంతపు కార్మికుల వినియోగాన్ని అడ్డుకోవడంలో భారత్ విఫలమైందనే సాకుతో ఈ విధింపు అని అమెరికా వాదిస్తోంది. అయితే భారత్‌లో బలవంతపు కార్మికులతో వస్తువులు తయారవుతున్నాయని మాత్రం అమెరికా అనడం లేదు. కానీ అలాంటి వస్తువులు దేశం లోకి రాకుండా అడ్డుకునేందుకు భారత్ వద్ద ప్రత్యేక కఠిన చట్టాలు లేవని ఆరోపిస్తోంది. దీనివల్ల అమెరికాకు వచ్చిన ఇబ్బంది ఏమిటో అర్థం కావడం లేదు. బలవంతపు కార్మికుల నిరోధక చట్టాలున్నా క్షేత్రస్థాయిలో అమలు చేయని దేశాలపై అమెరికా 10 శాతం సుంకం విధించడానికి ప్రతిపాదించింది. అసలు చట్టాలే లేని చైనా, జపాన్ దేశాల జాబితాలో భారత్‌ను చేర్చి 12.5 శాతం సుంకాన్ని విధించడానికి సిద్ధపడడం విడ్డూరం. అమెరికా తన వాణిజ్య దేశీయ పరిశ్రమల ప్రయోజనాలు పరిరక్షించడానికి బలవంతపు కార్మిక విధానాలతో తయారయ్యే వస్తువుల దిగుమతులను నిషేధిస్తోంది. అమెరికా కార్మికులు ప్రపంచ వ్యాప్తంగా సమాన అవకాశాలు లేని పోటీని ఎదుర్కోవలసి వస్తోందని, ఇటువంటి దిగుమతులు వారిని తీవ్రంగా దెబ్బతీస్తాయని అమెరికా వాణిజ్య ప్రతినిధి చెబుతున్నారు. ఈ వైఖరిని అమెరికా ట్రేడ్ యాక్ట్ 1974 లోని సెక్షన్ 301 బలపరుస్తోంది. విదేశాల్లోని వాణిజ్య విధానాలపై అమెరికా దర్యాప్తు చేయడానికి ఈ చట్టం అమెరికాకు అపరిమిత అధికారాలు కల్పించింది. ఇతర దేశాల విధానాలు అమెరికా వ్యాపార ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నాయని తేలితే ప్రపంచ వాణిజ్య సంస్థ' (డబ్లుటిఒ) అనుమతి తీసుకోకుండానే అమెరికా ఏకపక్షంగా అదనపు సుంకాలను విధించవచ్చు. చైనాలో ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ విషయంలో ఎంత కఠినంగా అమలు చేస్తున్నా కిమ్మనని అమెరికా ఐరోపా యూనియన్, భారత్, కెనడా తదితర దేశాలపై వేలెత్తి చూపడం ఏకపక్ష విధానాన్ని అనుసరించడమే అవుతుంది. ఎందుకంటే అమెరికా ప్రతిపాదించిన బలవంతపు కార్మిక టారిఫ్‌ల నుంచి అరుదైన ఖనిజాలు (రేర్ ఎర్త్), కాఫీ, ఔషధాలు, విమాన విడిభాగాలు, తదితర వస్తువులకు అమెరికా ఆంక్షల నుంచి ఎప్పుడో మినహాయింపు కల్పించడమైంది. ఈ అపురూప వస్తువులను అమెరికా తన దేశంలో ఉత్పత్తి చేయడం కష్టం. అయినా ఇవి అత్యవసరం కాబట్టి వీటి తయారీ, సరఫరా విషయంలో ఎలాంటి అడ్డంకులు లేకుండా మినహాయింపు కల్పించారు. ఈ సందర్భంగా ఇక్కడ ఒక ముఖ్యమైన విషయాన్ని ప్రస్తావించాలి. ప్రపంచ వ్యాప్తంగా స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రిక్ వాహనాల్లో వినియోగించే బ్యాటరీల కోసం కోబాల్డ్ ఖనిజం ఎంతో కీలకం. ఈ ఖనిజం కాంగో దేశంలో విరివిగా లభిస్తుంది. ఆ కోబాల్ట్ గనుల్లో పనిచేసేది బలవంతపు కార్మికులు, బాలలే. మరి దీన్ని అమెరికా ఎందుకు నిషేధించడం లేదు.? నిషేధిస్తే తనకు కావలసిన కోబాల్ట్ లభ్యం కాదనే భయాందోళనలు వెంటాడడంతో కోబాల్ట్ గనుల బలవంతపు కార్మికుల జోలికి వెళ్లదు. అంటే తన అవసరాల కోసం ఒక ధర్మం, మిగతా దేశాల కోసం ఇంకో ధర్మం. అమెరికాభారత్ వాణిజ్య ఒప్పందాలు తుది దశకు చేరిన సమయంలో 12.5% అదనపు సుంకాల ప్రతిపాదనను తెరపైకి తీసుకురావడం చర్చనీయాంశంగా మారింది.

## అధిక సుంకాలతో భారత వృద్ధి తగ్గొచ్చు

### చైనా జిడిపి పెరగొచ్చు

### ప్రపంచ బ్యాంక్ అంచనా

**వాషింగ్టన్ :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు భారత వృద్ధిని దెబ్బతీయొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. అధిక టారిఫ్‌లతో భారత ఎగుమతులు తగ్గొచ్చని.. దీంతో వచ్చే ఏడాది దక్షిణాసియా వృద్ధి రేటు మందగించవచ్చని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో భారత జిడిపి 6.5 శాతంగా ఉండొచ్చని.. వచ్చే ఏడాది 2026-27లో 6.3 శాతానికి తగ్గొచ్చని విశ్లేషించింది. భారత్ నుంచి చేసుకునే దిగుమతులపై ట్రంప్ 50 శాతం సుంకాలు విధించడంతో 50 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులపై ప్రభావం పడనుందని గుర్తు చేసింది. 2025-26లో దక్షిణాసియా వృద్ధి 6.6 శాతంగా ఉండొచ్చని.. తదుపరి 2026-27లో 5.8 శాతానికి తగ్గొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. బలహీన ఎగుమతులతో భారత్, మాల్దీవులు, నేపాల్ విదేశీ మారకం ఒత్తిడికి గురి కావొచ్చని తెలిపింది. ఇదే సమయంలో చైనా జిడిపి మాత్రం పెరగొచ్చని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది. ప్రస్తుత 2025-26లో చైనా జిడిపి 4 శాతంగా ఉండొచ్చని ఏప్రిల్‌లో వేసిన అంచనాలను ఏకంగా 4.8 శాతానికి పెంచింది. అమెరికా టారిఫ్‌ల పెంపు ఉన్నప్పటికీ చైనాలో దేశీయ డిమాండ్ పెరగడమే ప్రధాన కారణమని పేర్కొంది. సుంకాల ప్రభావాన్ని తగ్గించేందుకు భారత ప్రభుత్వం వినియోగ వస్తువులు, ఆటోమొబైల్స్‌పై పన్ను తగ్గింపులను ప్రకటించినప్పటికీ, అలాగే మౌలిక సదుపాయాల వ్యయాన్ని పెంచుతోన్నట్లు ప్రకటించినప్పటికీ



ప్రపంచ బ్యాంక్ భారత జిడిపి అంచనాలకు కోత పెట్టడం విశేషం. కరోనా తర్వాత రికవరీ ఊపు తగ్గడం, కొత్త వాణిజ్య అడ్డంకులతో దక్షిణాసియా వృద్ధి మందగిస్తుందని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది.

# వేసవిలో భారత ఎగుమతులకు దెబ్బే

### అమెరికాతో డీల్ కుదరకపోతే కష్టమే


### 50 శాతం సుంకాలు చాలా భారమే

### నీతి అయోగ్ సిఇఒ సుబ్రమణ్యం వెల్లడి

**న్యూఢిల్లీ :**

భారత్, అమెరికా మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరకపోతే వచ్చే వేసవి కాలంలో దేశీయ ఎగుమతులు భారీగా ప్రభావితం కావొచ్చని నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రమణ్యం అన్నారు. వచ్చే నవంబర్ నాటికి ఒప్పందం కుదిరితే అంతరాయాలు తప్పవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. "రెండు దేశాలూ వాణిజ్య ఒప్పందం కోసం కట్టుబడి ఉన్నాయి. గత నెలలో చర్చలు జరిగాయి. రెండు వైపులా ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి." అని సుబ్రమణ్యం అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన 'ట్రేడ్ వాచ్ క్వార్టర్లీ' రిపోర్డ్‌ను విడుదల చేశారు. ఈ సందర్బంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ.. క్రిస్మస్ వరకు ఎగుమతులపై ప్రభావం ఉండకపోవచ్చని అశాభావం వ్యక్తం చేశారు. కానీ వాణిజ్య ఒప్పందం జరగకపోతే వేసవి కాలంలో సమస్యలు తలెత్తవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.

మనం క్లిష్ట సమస్యలో ఉన్నామన్నారు. 50 శాతం సుంకాలు చాలా భారమన్నారు. నవంబర్ నాటికి ఒప్పందం జరిగితే అంతరాయాలు ఉండకపోవచ్చన్నారు. భారత్, అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం అమెరికా విధించిన 50 శాతం సుంకాలను తొలగించడంపై దృష్టి సారించాయన్నారు. భారత్ తన వాణిజ్య లోటును నిర్వహించుకునే స్థాయిలో ఉన్నప్పటికీ.. అసమతుల్యంగా ఉందని అన్నారు. భారత్ తన సుంకాలు, సుంకేతర అడ్డంకులను తగ్గించాలని పేర్కొన్నారు. విదేశాల కోసం మార్కెట్‌లను తెరవడం ద్వారా తయారీ రంగంలో పోటీతత్వాన్ని పెంచాలన్నారు. భారత్ ఏ రంగాన్ని రక్షించకూడదని తన భావన అని అన్నారు. చైనాతో సహా ఆసియా దేశాలకు విక్రయించడానికి భారత్ పోటీతత్వంతో ఉండాలన్నారు. చైనా నుంచి పెట్టుబడులపై నిషేధాన్ని ఎత్తివేయడం గురించి అడిగిన ప్రశ్నకు సుబ్రమణ్యం సమాధానం ఇస్తూ.. చైనా భారత్‌కు దిగుమతుల విషయంలో ప్రధాన సరఫరాదారుగా ఉందని ఆయన చెప్పారు. 15 ట్రిలియన్ డాలర్ల చైనా ఆర్థిక వ్యవస్థను విస్మరించలేమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు కొత్త తయారీ విధానం క్లస్టర్‌లు, ప్రపంచ స్థాయి ఇకోసిస్టమ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తయారీని వైవిధ్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

## రైలు టికెట్ ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు

**ఇంటర్నెట్:**

రైలు టికెట్ తేదీ మార్పుపై భారత రైల్వే నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుడు తన ప్రయాణ తేదీని మార్చడానికి అవకాశం లేదు. అలా చేయాలంటే టికెట్ ను రద్దు చేసుకొని, కొత్త టికెట్ తీసుకోవాల్సిందే. ప్రస్తుత నిబంధన ప్రకారం, రైలు బయలుదేరడానికి 48 నుంచి 12 గంటల ముందు బుకింగ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే ఛార్జీల నుంచి 25 తగ్గించి, మిగిలిన డబ్బు రీఫండ్ చేస్తారు. 12 గంటల నుంచి 4 గంటల ముందు ఛార్జ్ మరింత పెరుగుతుంది. రిజర్వేషన్ చార్ట్ వచ్చిన తర్వాత ఎలాంటి డబ్బు తిరిగి చెల్లించబడదు. ఇది ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని భారత రైల్వే రైల్ టికెట్ తేదీ మార్పు చేసుకునే అవకాశం కల్పించనుంది. కొత్త విధానం జనవరి నుంచి అమలులోకి రాబోతున్నది. జనవరి నుంచి, ప్రయాణికులు తమకు కన్ఫామ్ అయిన రైలు టికెట్ ప్రయాణ తేదీని ఎలాంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో మార్చుకోవచ్చని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. అయితే, మార్చుకోవాల్సిన తేదీలో సీట్లు ఖాళీగా ఉంటేనే మార్పు సాధ్యపడుతుంది. కొత్త టికెట్ ధర ఎక్కువైతే, ఆ వ్యత్యాసాన్ని ప్రయాణికుడు భరించాల్సిందే.

## బంగారం ..రూ.1.30 లక్షలు ఒకే రోజు రూ.9,700 పెరుగుదల

న్యూఢిల్లీ : బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్క పూటలోనే రూ.9,700 పెరిగి.. మధ్యతరగతి ప్రజలు కూడా కొనలేని స్థాయికి ఎగిసింది. సోమవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారంపై రూ.9,700 ప్రియమై సరికొత్త రికార్డ్ స్థాయి రూ.1,30,300కు చేరింది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ పడిపోవడానికి తోడు భౌగోళిక ఆందోళనలు, అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేపథ్యంలో బంగారం సురక్షిత పెట్టుబడిగా పరిగణించడంతో ఈ లోహం ధర పెరుగుతోందని బులియన్ నిపుణులు పేర్కొంటున్నారు. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం.. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ.1,20,600 వద్ద ముగిసింది. సోమవారం స్థానిక బులియన్ మార్కెట్లో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.2,700 పెరిగి రూ.1,22,700 (అన్ని పన్నులతో సహా) రికార్డు స్థాయిని తాకింది. గత మార్కెట్ సెషన్‌లో ఇది రూ. 1,20,000 వద్ద ముగిసింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం కావడం బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

# పర్యావరణం దినోత్సవం సందర్భంగా...




గౌరవ శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపు తో, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు
శ్రీ కాంతి కిరణ్ కుమార్ గారి ఆదేశాలతో.... అమ్మ పేరుతో
రావి చెట్టు మొక్క నాటాము...హైదరాబాద్, అంబర్పేట, రఘునాథ్ నగర్ ఎస్సీ కాలనీలో, రాజ కమ్యూనిటీ హాల్ ముందు మొక్కను నాటి, నీళ్లు పోసి....
ప్రజలందరికీ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశాము.
డా. రుద్రవరం లింగస్వామి
బిజెపి ఎస్సీ మోర్చా
రాష్ట్ర అధికార ప్రతినిధి.

# తుంగతుర్తి శాసనసభ్యులు గౌ శ్రీ మందుల సామేలు

గారి తేది: 06.06.2026 శని వారం నాటి పర్యటన కార్యక్రమాల వివరాలు.

1. ఉదయం 10:30 గంటలకు మోత్కూర్ మండలంలోని దత్తప్ప గూడెం గ్రామంలో నూతన అంగన్వాడి కేంద్రం భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు.




2. ఉదయం 11:00 గంటలకు తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తుంగతుర్తి నందు నూతనకల్,మద్దిరాల ,తుంగతుర్తి, జాజిరెడ్డిగూడెం, నాగారం ,తిరుమలగిరి, అడ్డగూడూర్ ,మోత్కూర్ శాలిగౌరారం, మండలాల ప్రీూణా లు మరియు మోత్కూర్, తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్ల తో జరిగే సమీక్షా సమావేశంలో పాల్గొంటారు.
3. మధ్యాహ్నం 12.30 గంటలకు నూతన్ కల్ మండల కేంద్రంలో నిర్మించిన ్రూజూ నూతన్ కల్ నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.
4. మధ్యాహ్నం 1.30 గంటలకు నూతనకల్ మండలంలోని మిర్యాల గ్రామంలో కీర్తిశేషులు మెంచు చక్రయ్య, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గారి విగ్రహా అవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు.
5. మధ్యాహ్నం 2.00 గంటలకు నూతనకల్ మండలం పెద్ద నెమల గ్రామంలో ఇటీవల మరణించిన కీర్తిశేషులు శ్రీ మరాటి రామస్వామి, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గారి కుటుంబాన్ని పరామర్శించే కార్యక్రమంలో పాల్గొంటారు.

ఇట్టి పర్యటన కార్యక్రమాలకు సంబందిత అధికారులు, గ్రామ సర్పంచులు, మండలపార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, ్రూజూ చైర్మన్లు



ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న అన్నగారి పుట్టినరోజు శుభాకాంక్షలు అన్నగారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో మీరు మీ కుటుంబం ఆ దేవుడు దీవించాలని కోరుకుంటూ. మీ లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ జాతీయ ఉపాధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత. అలాగే ఖమ్మం జిల్లా తరఫున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.



ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ అన్న గారి పుట్టినరోజు ఖమ్మం కార్యాలయంలోని ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత అన్న గారి ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు కుక్కల రాములు మాదిగ తగరం ఆదం మాదిగ హెచ్ వెంకటేశ్వర్లు మాదిగ జిల్లా అధ్యక్షులు సీనియర్ నాయకులు నాగేశ్వరావు మాదిగ కొత్తపల్లి నరసింహ మాదిగ మేళ్లచెరువు నాగేశ్వరావు మాదిగ తదితరులు పాల్గొని ఘనంగా కేక్ కట్ చేసి అందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు




కోటి కాంతుల చిరునవ్వులతో, భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు, అద్భుతమైన నాయకత్వ లక్షణాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. జన్మదిన శుభాకాంక్షలు!"
ఆ భగవంతుని ఆశీస్సులు / దీవెనలు ఎల్లప్పుడూ నీపై ఉండాలని మనసారా కోరుకుంటూ మరొకమారు జన్మదిన శుభాకాంక్షలు
ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకుంటూ, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని కోరుకుంటూ

మీ
సోదరుడు
గోళ్ళ రమేష్ సీనియర్
జరలిస్ట్ లీడర్ అన్వేషనేత్రం ఏడిటర్

# మొక్కలు నాటి సంరక్షిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం: ప్రభుత్వ విప్ వేముల వీరేశం





**నల్లగొండ/నకిరేకల్, జూన్ 5 (అన్వేషనేత్రం ప్రతినిధి) :**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నకిరేకల్ నియోజకవర్గంలోని చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ ప్రాంగణంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి వ్యక్తి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్, వైస్ చైర్మన్ గుండెబోయిన లక్ష్మి--సైదులు, మున్సిపల్ కమిషనర్, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## కోటి కాంతుల చిరునవ్వులతో, భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు, అద్భుతమైన నాయకత్వ లక్షణాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. జన్మదిన శుభాకాంక్షలు!"

ఆ భగవంతుని ఆశీస్సులు / దీవెనలు ఎల్లప్పుడూ నీపై ఉండాలని మనసారా కోరుకుంటూ మరొకమారు జన్మదిన శుభాకాంక్షలు
ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకుంటూ, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని కోరుకుంటూ

మీ
సోదరుడు
గోళ్ళ రమేష్ సీనియర్
జరలిస్ట్ లీడర్ అన్వేషనేత్రం ఏడిటర్



రాష్ట్ర అధ్యక్షులు గౌ, శ్రీ మేడి పాపన్న మాదిగ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ
వీ్రూ నల్గొండ జిల్లా తరుపున
నూకపంగు కాశయ్య మాదిగ
వీ్రూ రాష్ట్ర ఉపాధ్యక్షులు

# మన అన్న, మాదిగల ముద్దుబిడ్డ జాతిరత్నం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి.వీ =్రూ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ గారికి జన్మదిన శుభాకాంక్షలు

ఈరోజు అన్నగారు పుట్టినరోజు జరుపు కుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ
ఇంకా ముందు ముందు ఎన్నో
ఎన్నెన్నో పుట్టినరోజులు జరుపుకొంటూ మాదిగలకు అండగా ఉంటూ వారి
ఆశయాలకు అను గుణంగా పని చేస్తున్న అన్న గారి నాయకత్వంలో మనమందరం పనిచేసుకుంటూ ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నాను
మీ
దళిత రత్న మాదిగ బంధు అవార్డు గ్రహీత
మాదిగ కార్మిక విభాగము రాష్ట్ర శాఖ అధ్యక్షులు చింతబాబు మాదిగ



# డాక్టర్ సెల్, హెల్త్ విభాగం ప్రభుత్వ సలహాదారుగా కడియం కావ్య నియామకం




వరంగల్ ఎంపీ కడియం కావ్య గారికి రాష్ట్ర ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. డాక్టర్ సెల్ మరియు హెల్త్ విభాగానికి ప్రభుత్వ సలహాదారుగా ఆమెను నియమించినట్లు సమాచారం.వైద్య విద్య పూర్తి చేసి ప్రజా జీవితంలోకి వచ్చిన కడియం కావ్య ఆరోగ్య రంగానికి సంబంధించిన అంశాలపై ప్రత్యేక ఆసక్తి కనబరుస్తూ వస్తున్నారు. ప్రజారోగ్యం, మహిళల ఆరోగ్యం, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణ వంటి అంశాలపై ఆమె పార్లమెంట్‌లో పలుమార్లు తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఇటీవల మహిళల ఆరోగ్య పరిరక్షణ, వైద్య సదుపాయాల మెరుగుదలపై కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు.ఆరోగ్య రంగంపై అవగాహనతో పాటు ప్రజా సమస్యలపై స్పందించే నాయకురాలిగా గుర్తింపు పొందిన కడియం కావ్యకు ఈ బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది.ప్రభుత్వ సలహాదారుగా ఆమె నియామకం ద్వారా ఆరోగ్య రంగంలో సంస్కరణలు, ప్రజలకు మెరుగైన వైద్య సేవల అందుబాటు, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మరింత సమన్వయం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని రాజకీయ, వైద్య వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

--- ఉపేందర్ వీరిశెట్టి

# కరీంనగర్ జిల్లాలో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం

**రైతులు ఆందోళన చెందవద్దు . ప్రతి గింజ కొనుగోలు చేస్తాం - మంత్రి పొన్నం ప్రభాకర్ గారుధాన్యం కొనుగోలు ప్రక్రియం పై జిల్లా కలెక్టర్,సివిల్ సప్లయ్ కమిషనర్ తో ఫోన్ లో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ గారు**

కరీంనగర్ జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కూడా



ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారుజిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పురోగతిపై తడిసిన ధాన్యం కొనుగోలు అంశాలపై కలెక్టర్ చిత్రా మిశ్రా మరియు సివిల్ సప్లయ్స్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రలతో మంత్రి ఫోన్‌లో సమీక్ష నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఏర్పాటు చేసిన 317 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటివరకు 261 కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తయ్యాయని, మిగిలిన కేంద్రాల్లో ఉన్న సుమారు 9,500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.అలాగే జిల్లాలోని 16 మండలాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో 8 మండలాల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన మండలాల్లో కూడా వేగవంతంగా కొనుగోళ్లు పూర్తి చేయాలని సూచించారు.రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని మంత్రి పేర్కొన్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, తడిసిన ధాన్యం విషయంలో కూడా రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు."ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని మంత్రి పొన్నం ప్రభాకర్ గారు పేర్కొన్నారు.

# థ్రెడ్ పోచంపల్లి ఎగ్జిబిషన్ ద్వారా నేతన్నల ప్రతిభకు అంతర్జాతీయ గుర్తింపు

**చేనేత కార్మికుల శ్రమకు తగిన గౌరవం, ఆదాయం దక్కాలి: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లాలో వేలాది కుటుంబాలకు అండగా చేనేత వృత్తి**

**జీఐ ట్యాగ్‌తో తెలంగాణ ఖ్యాతిని చాటుతున్న చేనేత కళ**

**స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని మంత్రి పిలుపు**

**నేతన్నల కృషితో ప్రపంచ పటంలో ప్రత్యేక స్థానం**

**చేనేత ఉత్పత్తులకు కొత్త అవకాశాలు కల్పించే హ్యాండ్లూమ్ ఎక్స్‌పో**

**నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**హైదరాబాద్ :**

"పోచంపల్లి నేతన్నలు అగ్గిపెట్టెలో పట్టేంత సన్నని చీరలను నేసి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు. అందుకే పోచంపల్లి 'సిల్క్ సిటీ ఆఫ్ ఇండియా'గా ఖ్యాతి గడించింది. ఈ ఎగ్జిబిషన్ ద్వారా చేనేత కార్మికులకు మరిన్ని మార్కెటింగ్ అవకాశాలు, వారి



శ్రమకు తగిన ఆదాయం లభించాలి."

--- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

థ్రెడ్ పోచంపల్లి చేనేత కళా వైభవాన్ని ప్రపంచానికి మరింత చేరువ చేసే లక్ష్యంతో హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జూన్ 6, 7, 8 తేదీలలో నిర్వహిస్తున్న థ్రెడ్ పోచంపల్లి హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్‌లో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుక్రవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టెక్స్టైల్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సహకారంతో ఈ ఎగ్జిబిషన్ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. చేనేత కార్మికుల అపూర్వ నైపుణ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు వారికి మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన చేనేత స్టాల్స్‌ను సందర్శించిన





మంత్రి, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంత్, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, హ్యాండ్లూమ్స్ శాఖ అధికారులు, చేనేత సహకార సంఘాలు, మాస్టర్ వీవర్లు, టై అండ్ డై సంఘాలు, చేనేత సోదరులు, అలాగే ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా నేతన్నలందరికీ అభినందనలు తెలిపారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారు 12 వేల మంది చేనేత కార్మికులు, అనుబంధ వృత్తిదారులు తమ జీవనోపాధిని ఈ రంగంపైనే ఆధారపడి కొనసాగిస్తున్నారని మంత్రి తెలిపారు. వారి కష్టానికి తగిన గుర్తింపు, ఉత్పత్తులకు విస్తృత మార్కెట్, మెరుగైన ఆదాయం కల్పించాలనే లక్ష్యంతో ఈ ఎగ్జిబిషన్ నిర్వహించడం అభినందనీయమన్నారు.

సుమారు 100 చేనేత స్టాల్స్‌తో పాటు స్వయం సహాయక సంఘాలు, అనుబంధ సంస్థల స్టాల్స్ ఏర్పాటు చేయడం ద్వారా వినియోగదారులకు చేనేత ఉత్పత్తుల వైవిధ్యాన్ని పరిచయం చేస్తున్నారని చెప్పారు.

పోచంపల్లి ఇక్కత్, పుట్టపాక తెలియా రుమాలు వంటి భౌగోళిక గుర్తింపు (+×) పొందిన ఉత్పత్తులు యాదాద్రి భువనగిరి జిల్లాకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయని మంత్రి పేర్కొన్నారు. ఈ ఎగ్జిబిషన్ చేనేత కళ, నేతన్నల అపూర్వ నైపుణ్యం, సంప్రదాయ వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే వేదికగా నిలుస్తుందన్నారు.

పోచంపల్లి నేతన్నల ప్రతిభ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిందని మంత్రి కొనియాడారు. అగ్గిపెట్టెలో పట్టేంత సన్నని చీరలను నేసి తమ కళాత్మకతను చాటుకున్నారని, వారి నైపుణ్యం వల్లే పోచంపల్లి "సిల్క్ సిటీ ఆఫ్ ఇండియా"గా ఖ్యాతి గడించిందన్నారు.

నిజాం కాలం నుంచే పోచంపల్లి గ్రామానికి అంతర్జాతీయ గుర్తింపు ఉందని, అరబ్ దేశాలకు తెలియా రుమాళ్లు, గాజులు, పూసలు ఎగుమతి చేసిన ఘన చరిత్ర ఈ ప్రాంతానికి ఉందన్నారు.

భారతదేశ సామాజిక చరిత్రలో కూడా పోచంపల్లికి ప్రత్యేక స్థానం ఉందని మంత్రి గుర్తుచేశారు. 1951 ఏప్రిల్ 18న ఆచార్య వినోబా భావే ఇక్కడే భూదానోద్యమాన్ని ప్రారంభించారని, ఆయన పిలుపుతో వెదిరె రామచంద్రారెడ్డి 100 ఎకరాల భూమిని పేదలకు దానం చేయడం ద్వారా సామాజిక చైతన్యానికి నాంది పలికారని పేర్కొన్నారు.

ఇక్కడి నేతన్నలు ఇక్కత్, డబుల్ ఇక్కత్ పద్ధతుల్లో పత్తి, పట్టు, సికో వస్త్రాలను తయారు చేస్తూ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని తెలిపారు. దారాలకు ముందుగానే ప్రత్యేక డిజైన్లు కట్టి రంగులు అద్దిన అనంతరం మగ్గంపై నేసి, చీరకు ఇరువైపులా ఒకే నమూనా కనిపించేలా రూపొందించడం వారి అసాధారణ నైపుణ్యానికి నిదర్శనమన్నారు. ఈ విశిష్ట కళకు గుర్తింపుగా 2003లో జీఐ ట్యాగ్ లభించిందని చెప్పారు.

పోచంపల్లి, పుట్టపాక, కోయల్‌గూడం, సిరిపురం, భువనగిరి, గట్టుప్పల, చౌటుప్పల్ ప్రాంతాలతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అనేక గ్రామాల్లో వేలాది కుటుంబాలు చేనేత వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నాయని మంత్రి తెలిపారు.

చేనేత రంగంలో విశేష సేవలు అందించి పద్మశ్రీ పురస్కారాలు పొందిన గజం గోవర్ధన్, గజం



అంజయ్య, అలాగే ఆసు యంత్రాన్ని అభివృద్ధి చేసి చేనేత కార్మికుల శ్రమను తగ్గించిన చింతకింది మల్లేశం సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

పోచంపల్లి చీరలకు ఉన్న అంతర్జాతీయ గుర్తింపుకు నిదర్శనంగా ఎయిర్ ఇండియా క్యాబిన్ సిబ్బంది వాటిని ధరిస్తున్నారని, ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో పోచంపల్లి వస్త్రాలు ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని మంత్రి పేర్కొన్నారు.

"ఒక చీర వెనుక నేతన్న కుటుంబం కష్టం, కళ, జీవన పోరాటం దాగి ఉంటుంది. చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడం అంటే కేవలం వస్త్రాన్ని కొనుగోలు చేయడం కాదు... ఒక కుటుంబానికి అండగా నిలవడం" అని మంత్రి అన్నారు.

ఈ ఎగ్జిబిషన్ ద్వారా చేనేత కార్మికులకు మరిన్ని మార్కెటింగ్ అవకాశాలు లభించాలని, వారి శ్రమకు తగిన గౌరవం, ఆదాయం దక్కాలని, పోచంపల్లి చేనేత వైభవం ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి


**మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను కోరిన మందుముల పరమేశ్వర్ రెడ్డి**

ఉప్పల్ నియోజకవర్గంలోని కాలనీలలో అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరారు.సీఎం రేవంత్



రెడ్డిగారి,జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిగారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలో వివిధ కాలనీలలో పెండింగ్ లో ఉన్న పనులు, వాటికి అనుమతితో పాటు కేటాయించాల్సిన నిధులకు సంబంధించిన వివరాలను అందజేశారు. ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కాప్రా సర్కిల్ లో అభివృద్ధి పనులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని చేపట్టడంతో ప్రజలకు కలిగే ప్రయోజనాలను గురించి వివరించారు. అనేక ప్రాంతాల్లో సరైన రహదారులు, తాగునీరు, వర్షపు నీటి కాలువలు మరియు కమ్యూనిటీ హాల్స్ లేవన్నారు. రహదారులు చాలా కాలంగా దెబ్బతిన్న పరిస్థితిలో ఉన్నాయన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు ఉన్నప్పటికీ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి కమ్యూనిటీ హాల్స్ లేవన్నారు. వీటికి కావాల్సిన నిధులను మంజూరు చేయాలని కోరారు.







బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి టైగర్ శ్రీ గౌరవ మేడి పాపన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు జీవించాలని పేదలకు మరెన్నో సేవలందించాలని కోరుకుంటూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంట సుదర్శన్ మాదిగ

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్ · తెలుగు దినపత్రిక

## ఆట



# కోట్లు పెట్టి డమ్మీ ప్లేయర్లను కొంటున్నారు



### ఐపీఎల్ ఫ్రాంచైజీలపై గవాస్కర్ ఫైర్..!

ఐపీఎల్ 2026 ముగిసిన తరుణంలో భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఫ్రాంచైజీల తీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. లోకల్ లీగ్స్‌లో రాణించారని రూ.కోట్లు పెట్టి కొని, ఐపీఎల్‌లో కేవలం రెండు మ్యాచ్‌లకే పరిమితం చేసే ఆటగాళ్లు 'డమ్మీ'లతో సమానమని మండిపడ్డారు. స్థానిక లీగ్‌లకు, అంతర్జాతీయ స్థాయి బౌలింగ్ ఉండే ఐపీఎల్‌కు చాలా తేడా ఉందని, ఫ్రాంచైజీలు అంచనాలు తలకిందులై డబ్బు వృథా చేసుకుంటున్నాయని ఈ సందర్భంగా సునీల్ గవాస్కర్ పేర్కొన్నారు. ఐపీఎల్ 2026 ముగిసింది. ఫైనల్‌లో గుజరాత్ టైటాన్స్‌ను చిత్తు చేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రెండో టైటిల్‌ను ముద్దాడింది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ ఫ్రాంచైజీలను ఉద్దేశించి.. టీమిండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కొన్ని ఫ్రాంచైజీలు.. రూ.కోట్లు పెట్టి డమ్మీ క్రికెటర్లను కొంటున్నాయని గవాస్కర్ వ్యాఖ్యానించారు. దీంతో సునీల్ గవాస్కర్.. ఎవరిని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారనేది చర్చనీయాంశంగా మారింది. భారత క్రికెట్‌కు ఐపీఎల్ ఎంతోమంది ప్రతిభావంతులను ఇచ్చింది. రవిచంద్రన్ అశ్విన్, జస్‌ప్రీత్ బుమ్రా, రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా వంటి ప్లేయర్లు ఐపీఎల్ ద్వారానే వెలుగులోకి వచ్చారు. ఇదే సమయంలో పలువురు ఆటగాళ్లు మాత్రం వేలంలో భారీ ధర పలికి.. మైదానంలో అంచనాలను అందుకోలేకపోతున్నారు. రాష్ట్ర, నగర స్థాయి లీగ్‌ల్లో భారీ షాట్లు ఆడటంతో వారిపై ఫ్రాంచైజీలు ఫోకస్ పెట్టాయి. కానీ ఐపీఎల్‌లో అంతర్జాతీయ స్థాయిలో బౌలింగ్‌ను వారు ఎదుర్కోలేకపోతున్నారు. రాష్ట్ర స్థాయి లీగ్‌లలో బ్యాటింగ్, బౌలింగ్ ప్రమాణాలకు.. ఐపీఎల్‌కు చాలా తేడా ఉంది. కానీ అలాంటి ప్లేయర్ల కోసం ఫ్రాంచైజీలు డబ్బును వృథా చేసుకుంటున్నాయి" అని గవాస్కర్ అన్నారు. "ఫ్రాంచైజీ రూ.కోట్లు పెట్టి ఆటగాడిని కొనుగోలు చేసి.. అతడిని కేవలం 2 మ్యాచ్‌లకే పరిమితం చేయడం కరెక్టు కాదు. దానికి అసలు అర్థమే లేదు. ఓ ఫ్రాంఛైజీ గనక అలా చేస్తే ఆ ప్లేయర్ డమ్మీ అన్నట్లే లెక్క. ఐపీఎల్ చాలా త్వరగా ఓ ఆటగాడి అసలు సామర్థ్యాన్ని బయటపెడుతుంది. ఇదే ఐపీఎల్ స్పెషాలిటీ. ప్లేయర్‌పై అతిగా అంచనాలు పెట్టుకున్నారా? నిజంగానే భారీ ఇన్నింగ్స్ ఆడే సామర్థ్యం ఉందా? అనేది ఈజీగా తెలిసిపోతుంది. ఒక సీజన్‌లో పెద్దగా ప్రాధాన్యం లేని మ్యాచ్‌లో సత్తాచాటినా.. కొందరు ఆటగాళ్లు అదే ప్రదర్శన ఆధారంగా వచ్చే సీజన్‌కు ఎంపికవుతున్నారు" అని గవాస్కర్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం గవాస్కర్ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఎవరిని ఉద్దేశించి ఆయన ఈ కామెంట్స్ చేశారనే విషయంపై నెట్టింట చర్చ జరుగుతోంది.





## భారీ మూల్యం చెల్లించుకున్న టిమ్ డేవిడ్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఆటగాడికి షాక్ తగిలింది. భారీ హిట్టింగ్ చేసే ఆస్ట్రేలియా బ్యాటర్ టిమ్ డేవిడ్ ఐపీఎల్ ఫైనల్‌లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చేసిన చిన్న పొరపాటుతో భారీ మూల్యం చెల్లించుకున్నాడు. క్రమశిక్షణా ఉల్లంఘనకు పాల్పడినందుకు ఒక మ్యాచ్ సస్పెన్షన్, మ్యాచ్ ఫీజులో 50% జరిమానా విధించారు. ఈ నిషేధం కారణంగా, టిమ్ డేవిడ్ ఐపీఎల్ 2027 తొలి మ్యాచ్‌లో ఆడేందుకు అవకాశాన్ని కోల్పోయాడు. ఇది ఐపీఎల్ 2026 సీజన్‌లో అతనికి విధించిన మూడో పనిష్మెంట్ కావడం విశేషం. ఫైనల్ మొదటి ఇన్నింగ్స్‌లో 10వ ఓవర్లో గుజరాత్ టైటాన్స్ వికెట్ పడిన వెంటనే ఇది జరిగింది. అవుటైన తర్వాత, టిమ్ డేవిడ్ ఆన్-ఫీల్డ్ అంపైర్ నితిన్ మీనన్‌పైకి ఐస్ బ్యాగ్‌ను విసిరాడు. మ్యాచ్ రిఫరీ జవగల్ శ్రీనాథ్,

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్ · తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA



# కొత్త మలుపు టీజర్ రిలీజ్

ప్రముఖ గాయని సునీత తనయుడు ఆకాష్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కొత్త మలుపు'. జూన్ 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. భైరవి అర్ధ్యా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి శివ వరప్రసాద్ కేశనకుర్తి దర్శకత్వం వహించగా, తాటి బాలకృష్ణ నిర్మిస్తున్నారు. తథాస్తు క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించిన ఈ మూవీని మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల చేయనుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో చిత్ర టీజర్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ నటుడు భానుచందర్, ప్రముఖ గాయని సునీత, నిర్మాత సీ కళ్యాణ్, నటుడు రఘుబాబు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామీణ నేపథ్యంలోని రొమాంటిక్ ప్రేమకథగా తెరకెక్కిన ఈ చిత్రంలో ప్రేమ, సస్పెన్స్, వినోదం సమపాళ్లలో ఉంటాయని చిత్ర యూనిట్ తెలిపింది. ఆకాష్, భైరవి బావ--మరదళ్ల పాత్రల్లో కనిపించనున్నారు. రఘుబాబు, పృథ్వీ, ప్రభావతి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. యశ్వంత్ సంగీతం అందించారు. దర్శకుడు శివ వరప్రసాద్ కేశనకుర్తి మాట్లాడుతూ, "రొమాంటిక్ లవ్ సస్పెన్స్ జానర్‌లో ఈ సినిమాను రూపొందించాం. ఆకాష్--భైరవి జోడీ చాలా బాగా కుదిరింది. కోనసీమ అందాలను తెరపై ఆవిష్కరిస్తూ, మంచి కామెడీతో కూడిన కథను ప్రేక్షకులకు అందిస్తున్నాం. జూన్ 12న సినిమా విడుదల కానుంది" అన్నారు. "ఆకాష్ ఎంతో కష్టపడే వ్యక్తి. మంచి స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నాను.

## మ్యాజికల్ మే అంటూ త్రిష పోస్ట్..

స్టార్ హీరోయిన్ త్రిష తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. తనకు ఎంతో ఇష్టమైన 'మ్యాజికల్ మే' నెల జ్ఞాపకాలను, ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. "40 ఏళ్ల వయసులో 25 ఏళ్ల అమ్మాయిలా కనిపించడం గొప్ప కాదు.. 20 ఏళ్ల వయసులో ఉన్న యువతులు 40 ఏళ్ల ప్రాయాన్ని చూసి భయపడకుండా, ఆ వయసు కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూసేలా చేయడమే నా లక్ష్యం" అనే వ్యాఖ్యను కూడా జత చేశారు. దీంతో అది చూసిన వారంతా విజయ్ సీఎం అవ్వడంతో మ్యాజికల్ మే అని క్యాప్షన్ పెట్టారని చర్చించుకుంటున్నారు. వీరి రిలేషన్‌పై ఈ పోస్ట్‌తో హింట్ ఇచ్చారని అంటున్నారు.



## దీపికాకు జాన్వీ స్ట్రాంగ్ కౌంటర్?

సినిమా పరిశ్రమలో ప్రస్తుతం అత్యంత చర్చనీయమైన అంశాల్లో వర్క్ కల్చర్ ఒకటి. ముఖ్యంగా బాలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీల్లో పని గంటలు, షూటింగ్ విధానం, ఆర్టిస్టులపై ఉండే ఒత్తిడి వంటి అంశాలపై తరుచు చర్చ జరుగుతునే ఉంటుంది. అయితే, ఈ చర్చకు కేంద్రబిందువుగా నిలిచింది బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె. స్పిరిట్, కల్కి 2 వంటి భారీ ప్రాజెక్ట్‌ల నుంచి ఆమె తప్పుకున్నారనే వార్తలు వచ్చిన తర్వాత.. పని గంటల వివాదం ఇండస్ట్రీ మొత్తం చర్చనీయంగా మారుతుంది. దీపికా పదుకొణె రోజుకు పరిమిత గంటలే పని చేయాలనే నిబంధన పెట్టారని, షూటింగ్ షెడ్యూల్స్ విషయంలో కొన్ని అభిప్రాయ భేదాలు తలెత్తాయని అప్పట్లో ప్రచారం జరిగింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో టాలీవుడ్ వర్క్ కల్చర్‌పై రకరకాల కథనాలు వెలువడ్డాయి. ముఖ్యంగా టాలీవుడ్ లో రోజుకు 12 నుంచి 14 గంటల పాటు షూటింగ్‌లు జరుగుతాయని, ఆర్టిస్టులపై భారీ ఒత్తిడి ఉంటుందని కొందరు వ్యాఖ్యానించారు.





Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434